**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.06.2018.**

**<u>దోపిడీకి పాల్పడిన రెండు కేసులలో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష మరియు జరిమాన</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 2012 మరియు 2013వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెంలు.861/2012 మరియు 873/2013 సెక్షన్ 394 మరియు 392 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, రాజరజేశ్వరీ పేటకు చెందిన 1) పచ్చిగోళ్ళ మధు బాబు(28), 2) శీలా రాము(27), 3) పొనుగు పాటి ధర్మరాజు(30)లకు ఈ రోజు అనగా ది. 18. 06. 2018న 3వ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రెండు కేసులలో 14 రోజులు సాదారణ జైలు శిక్ష మరియు రూ. 6,000 జరిమాన విధించడం జరిగింది.

1) విచారణలో...ది. 26. 12. 2012వ తేది రాత్రి మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి వినాయక థియేటర్ వద్ద గల హీరో హోండా షోరూమ్ నందు సెక్యురిటీ గార్డుగా పని చేయుచున్న ముని పల్లి ఏలియా(40) డ్యూటీలో ఉండగా సుమారు రాత్రి 1 గంట సమయంలో పై ముగ్గురు నిందితులు షోరూమ్ ఎప్పుడు తెరుస్తారు అని అడుగుతుండగా సమాదానం చెప్పేలోపు ముగ్గురిలో ఒక వ్యక్తి చేతితో భలంగా కొట్టగా తలకు దెబ్బ తగిలి రక్తం కారుచుండగా సదరు పై ముగ్గురు నిందితులు అతని జేబులోని సెల్‌ఫోన్‌ను బలవంతంగా లాకున్ని వెళ్ళినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.కృష్ణాగారు కేసు నమోదు చేయగా, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.సత్యానందం గారు కేసు దర్యాప్తుచేసినారు.

2) విచారణలో...ది. 13. 12. 2013వ తేది తెల్లవారు జామున 3. 30 గంటల సమయంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి బందరు రోడ్డు కళానికేతన్ దగ్గర ప్రకాశం జిల్లా, ఒంగోలుకు చెందిన మన్నెపల్లి వెంకట కృష్ణ(29) డ్యూటీ నిమిత్తం బందరు రోడ్డులో ఫోన్ మాట్లాడుతూ నడుచుకుంటూ వెళ్ళుతుండగా వెనుక నుండి పై ముగ్గురు వ్యక్తులు ఎదురుగా బైకుపై వచ్చి ఫిర్యాది దగ్గర ఎదురుగా బైకును అపి ఫిర్యాదిని బెదిరించి, చేతులతో కొట్టి తన చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కున్నట్లుగా ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ ఎ.రషీద్ గారు కేసు నమోదు చేయగా, ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. హెచ్.మురళీ కృష్ణ గారు కేసు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) పచ్చిగోళ్ళ మధు బాబు(28), 2) శీలా రాము(27), 3) పొనుగు పాటి ధర్మరాజు(30)పై కేసు నిరూపించ బడటంతో, 3వ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి. తిరుమలరావు గారు ఈ రోజు అనగా ది. 18. 06. 2018న నిందితులకు రెండు కేసులలో 14 రోజులు జైలు శిక్ష మరియు రూ. 6,000 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ అమీద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో రెండు కేసులలో 21 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---